
పత్రిక
మన మాస పత్రిక / జన్మదిన మరియు దీపావళి ప్రత్యేక సంచిక



# వెలుగు వాకిలి

వేలూరి కౌండిన్య

కలెక్టర్ కోటేశ్వర్రావు గారికి స్వాగతం-సుస్వాగతం బ్యానర్, స్కూలు ప్రాంగణం ముందు వేలాడుతోంది. రంగు రంగుల జెండాలు గాలికి రెపరెపలాడుతున్నాయి.

మంత్రి పార్థసారధిని ఆహ్వానిస్తూ, స్కూలుకు వచ్చే రోడ్డుకు అక్కడక్కడ బ్యానర్లు కట్టారు. రోడ్డుకు ఇరుపక్కలా సున్నం చల్లారు.

రోజూ ముక్కుతూ మూలుగుతూ రోగిష్టి ముసలి దానిలా వుండే వీధి, అప్పుడే పెళ్ళిలో పసుపు పారాణితో తిరుగాడే పల్లె యువతిలా వుంది.

ఒకరిద్దరు పోలీసులు, టీకోట్లో కడుపునిండా తిని, టీ త్రాగి బ్రేవ్‌మని తేన్చారు. మంత్రి వచ్చే ముందు పోలీస్ వ్యాన్ సైరన్‌లో వాళ్ళ బ్రేమన్న త్రేన్పు కలిసి పోయింది. హడావిడిగా విజిల్ ఊదుతూ, రోడ్డుమీదకు వచ్చారు జనాన్ని అదిలించటానికి అన్నట్లు.

పత్రికా ఫోటోగ్రాఫర్, పరిగెడుతున్నారు. మంత్రిగారి కార్య క్రమం పర్యవేక్షించటానికి.

స్కూలు ఆవరణలో పెద్ద-పెద్ద షామియానాలు, దాని ఎదురుగా పెద్ద వేదిక, దానిముందు కొన్ని కుర్చీలు, అందులో మధ్య కుర్చీ రాజసం ఒలక పోస్తోంది. మంత్రిగారి కోసం, దానివెనుకే పెద్ద బ్యానర్ 'బడిబాట కార్యక్రమం' జిల్లా విద్యాశాఖ అన్న అక్షరాలు కనపడుతున్నాయి.

కొట్టవచ్చినట్లు అప్పటికే, విద్యార్థినీ విద్యార్థులు కూర్చుని వున్నారు. వెనకగా, ముదు వరస అంతా రాజకీయాల కంపు కొడుతోంది వేదికకు పక్కగా స్కూలుకు సంబంధించిన ఉపాధ్యాయులు నిలుచొని వున్నారు. జిల్లా ముఖ్యఅధికారి. కోటేశ్వరరావు గారు రావటంతో అంతా హడావిడిగా వుంది అక్కడి వాతావరణం.

కలెక్టర్ కోటేశ్వరరావు వేదికమీదకు రాకుండానే ఉపాధ్యాయులు వున్నచోటుకు వచ్చారు. ఒకరినొకరినే పరిచయం చేసుకుంటున్నారు. అవధాని మాష్టారు వున్న చోటుకు వచ్చారు.

"మాష్టారూ... నేను గుర్తువున్నానా" అంటూ నమస్కారం చేశాడు.

అవధానిగారు కళ్ళజోడులోంచి చూశారు. ఎవరా? అన్నట్లు. ఉపాధ్యాయులు జీవితకాలంలో వేలాదిమంది విద్యార్థులను చూస్తూ వుంటారు. అందరినీ గుర్తించటం జరగదు.

విద్యార్థి అలాకాదు తన జీవితాలకు, ఇశా నిర్దేశం చేసే ఉపాధ్యాయులను మర్చిపోడు, అదే ఉత్తమ విద్యార్థి లక్షణం. కోటేశ్వరరావు గారి పలుకులతో అవధానిగారి మొహంమీద ఏదో గుర్తుకు తెచ్చుకోవాలన్న ప్రయత్నం, జ్ఞాపకాల పొరను తిరగేశారు. ఊహూ౦ లాభం లేక పోయింది.

"మాష్టారూ... నేను కోటేసును, కోటిగాడిని"

"ఏరా! నువ్వా! అనబోయి వారి అధికారి హోదా! గుర్తుకు వచ్చింది. "సార్, మీరా" అన్నాడు తన స్థాయి తెలుసుకొని.

"మాష్టారు, ఆనాడు విద్యాదానం చేసిన, మీకు, ఎప్పటికీ కోటేసునే. ఈ లోకంలో నన్ను అలా పిలిచే హక్కు మీకు మాత్రమే వుంది. మీరు ఆనాడు నాకు విద్యా దానం చెయ్యకుండా వుంటే, నేను, ఈరోజు, ఈ స్థాయిలో వుండేవాణ్ణి కాదు" అంటూ కాళ్ళకి నమస్కరించాడు.

మాష్టారి చెయ్యిపట్టుకుంటూ ఆప్యాయంగా వేదిక మీదకు తీసుకొని వచ్చాడు. ఆ స్పర్శలో ఎన్నో ఆప్యాయతలు, మరోన్నె అభిమానాలు, అవధాని గారి ఆలోచనలు గతం వెంట పరిగెత్తాయి.

❖ ❖ ❖

ఉదయం తొమ్మిది గంటలు అవుతోంది. స్కూలుకు వెళ్ళాలి. ఊరికి 30 కి.మీ దూరం. అయినా భారం తప్పదు. ఉయ్యూరు బస్‌స్టాండ్‌లో జనం బాగానే వున్నారు. మధ్యతరగతి ఊరు కావటంతో బస్‌స్టాండ్‌కు ఏమాత్రం ప్రాధాన్యతలేదు. సాదా, సీదాగానే వుంది. అప్పటికి రెండు రోజుల ముందే వర్షం రావటంవల్ల స్టాండ్‌లో అక్కడక్కడ గుంటల్లో నీళ్ళు నిలబడి వున్నాయి.

బస్సులు గుంటల్లోకి వచ్చినప్పుడల్లా నీళ్ళు పైకి లేస్తున్నాయి. తాను ఊరు వెళ్ళాల్సిన బస్సు రావటంలేదు. అసహనంగా వాచి చూసుకున్నాడు. గడియారం అరగంట ముందుకు జరిగింది. ఈరోజు సగంరోజు సెలవు పెట్టడం తప్పేలా లేదు. కాస్త ఆలస్యం అయిందంటే చాలు హెడ్‌మాష్టారు పెద్ద ఉపన్యాసమే ఇస్తాడు. ఎంత విసుగు తెప్పించినా వినక తప్పదు. వాతావరణం

## ఆశ

ఏమీ లేనప్పుడు
ఎంతోకొంత కావాలనిపిస్తుంది
ఎంతెంతో ఉన్నప్పుడు
ఇంతేనా మరికొంత
కావాలనిపిస్తుంది
చెట్టుమీద పాకిపోయే తీగ
కొనదాకా పోగానే
మరింత పైకిపోతే
బాగుండునే అని
అనుకుంటుంది.
భోరున కురిసి
వెలిసిపోయిన మేఘం
ఇంకా కాసేపు కురవాలని
ఉబలాటపడుతుంది.
ఆశ విరామచిహ్నం లేని
వాక్యం లాంటిది.
అది సాగిపోతూనే వుంటుంది.
జీవిత గ్రంథంలోని
పుటలన్నీ ఆక్రమించినా
దానికి తృప్తి ఉండదు.
అనురక్తులకే కాదు
విరక్తులకు కూడా
అంతంత మాత్రాన
ఆశ చావదు.
సుదీర్ఘ ధ్యానధార
గబుక్కున ఆగిపోతే
అది విసుక్కుని
తిరిగి కొనిసాగాలని
ప్రయత్నిస్తుంటుంది.
మనిషి నడిచిపోయినంతసేపు
అతని సైదోడుగా నీడ నడిచి వస్తుంది.
ఆ మనిషే విశ్రమిస్తే
తాను అగోచరమైపోతానే అని అది
ఆరాటపడుతుంది.
మట్టిలో మొలిచిన ఏ మొక్కయినా
నేలపైన అలాగే ఉండాలనుకోదు.
తాను చెట్టంత ఎదిగిపోయే గడియ
ఎప్పుడా అని ఎదురుచూసుతంది.
లోకంలో ప్రతిప్రాణికి ఆశ అవసరం.
అది దురాశగా మారితే మాత్రం
సృష్టి స్థితికే అరిష్టం.

డా|| సి.నారాయణరెడ్డి

చల్లపడుతోంది.

మెల్లగా వాన తుంపర, కూల్‌డ్రింక్ షాపులోని లౌడ్ స్పీకరులోంచి పాట వినపడుతోంది. 'నిన్ను రోడ్డుమీద చూసినాది లగాయిత్తు' చివరి పదాలు అర్థంకాకుండా వున్నాయి. ఏం సాహిత్యమో ఏమిటో. బస్సు వచ్చేటట్లు లేదు.

రోడ్డుకు ఆ పక్కగా చెట్టుకింద ఓ టీ కొట్టు వుంది. రోడ్డు దాటుకుని టీ కొట్టు దగ్గరకు వెళ్ళాడు. అదేంటి? కోటేశ్వరరావు టీకప్పులు కడుగుతున్నాడు, స్కూలుకు వెళ్ళలేదా!

''ఏరా, కోటేసు స్కూలుకు పోలేదా!''

మాష్టారును చూడగానే, కోటేశ్వరరావుకు నవనాడులు కృంగిపోయాయి. ముఖం కిందకు దింపుకున్నాడు.

''అరే కోటేసు స్కూలుకు పోలేదా అంటే మాట్లాడ వేం!''

''స్కూలు మానేశానండి'' మా అయ్య పొయ్యాక ఇల్లు గడవటం కష్టంగా వుంది. మా యమ్మ పనిలో పెట్టిం దంటూ'' కోటేశ్వరరావు అనబడే కోటిగాడు, కోటేసు చెప్పాడు.

అవధాని మాష్టారి ముఖంలో విషాదచ్ఛాయలు.

మాష్టారి ఇంటి ఎదురుగానే ఖాళీస్థలంలో, కోటేసు తల్లితండ్రితో కలిసి వుండేవాడు. కోటేసు తండ్రి రామిగాడు, రిక్షా తొక్కుతాడు.

సగం రాత్రి అయ్యాక తాగి తూలుతూ ఇంటికి వస్తాడు, రత్తాలు, తిట్టుకుంటూ ఉడకేసినదేదో వాడి మొఖా పడేస్తుంది. తాగిన మైకంలో ఏదేదో వాగుతాడు, తెల్లవారగానే మళ్ళీ రిక్షా వేసుకొని బయలుదేరుతాడు. రత్తాలు, రెండు మూడు ఇళ్ళల్లో పాచిపని చేస్తుంది. అందులో మాష్టారి ఇల్లుకూడా ఒకటి.

కోటేసు మంచి తెలివిగలవాడు. మాష్టారు పనిచేసే స్కూల్‌లో చదివేవాడు. స్కూల్‌లో చేరకముందు కోటేసు ఓ సైకిల్ షాపులో పనిచేసేవాడు ప్రభుత్వం ప్రతి సంవత్సరంలాగే నిర్బంధ చదువు కార్యక్రమం చేపట్టింది. అవధాని మాష్టారి కోటా కింద ఓ పదిమంది విద్యార్థులను చేర్పించాలి. అందులో కోటేసుగాడు ఒకడు.

కోటేసుకు చదువుకోవాలనే కోరికవున్నా, ఆర్థిక పరిస్థితులవల్ల సాధ్యం అయ్యేది కాదు. రామిగాడు తెచ్చింది వాడి తాగుడికి, సరదాలకే సరిపోయేది. రత్తాలు తెచ్చే కొద్దో గొప్పో జీతం మిగిలిపోయిన అన్నం, కోటేసు గాడు తెచ్చే అరకొరా జీతం సగంరోజులు శివరాత్రి సగం రోజులు ఏకాదశిలా వుండేది.

కోటేసుగాడు రెండు మూడు సంవత్సరాలు స్కూలుకు వెళ్ళాడు. అవధాని మాష్టారు. వేరే వూరు ట్రాన్స్‌ఫర్ అవటంతో వాడి విషయాలు ఏమీ తెలియ లేదు. మళ్ళీ ఇక్కడ టీ కొట్టులో ప్రత్యక్షం అయ్యాడు. అవధాని టీ తాగడం అయ్యాక.

''ఏరా కోటేసు, ఏదో వెసులుబాటు చూసుకొని చదువుకోకపొయ్యావా!''

''నాకూ చదువుకోవాలనే వుంది సార్. ఏం చెయ్యాల మాయమ్మ తెచ్చేదాంట్లో నాది, చెల్లిది కడుపు నిండాల. నేను బడికి పోతే మాకు తిండి ఎవరు పెడతారు''

'ఇదో మిలియన్ డాలర్ ప్రశ్న' మాష్టారిగా ప్రభుత్వం ఆదేశించిట్లు చెయ్యాల్సిందే! మాకు, తిండి ఎవరు పెడతారు సార్ అన్న ప్రశ్నకు నా దగ్గర సమాధానం లేదు. కోటేసులాంటి తెలివిగల పిల్లాడు ఇలా తయారుకావటం నాకిష్టంలేదు. అందరికీ పరిష్కారం చూపలేకపోవచ్చు. నా పరిధిలో నేనూ ఓ కోటేసులాంటివాడికి న్యాయం చెయ్యగలను. ఏదో నిశ్చయానికి వచ్చినట్లు కోటేసు చెయ్యి పట్టుకున్నారు. అవధానిగారు రేపటినుంచి కోటేసు పని లోకి రాడు. ఇంక ఎవరినన్నా చూసుకోండి. అని టీ కొట్టు వాడికి చెప్పి స్కూలుకు ఫోన్ చేశాడు. ఈరోజు రానన్నట్లు. కోటేసు మాష్టారితోపాటు వెలుగుల వాకిలి వెంట నడిచాడు. *